విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వాగ్దానాల అమలులో పాలకులు విఫలం

విశాలాంధ్ర-పొన్నూరు: ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. శనివారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ధరలు నియంత్రించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి ఏఐటయూసీ పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి, మోదీ మాట తప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు రాంబాబు, యేసు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎవరెస్ట్ ల్యాబ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : రోబోటిక్స్ టెక్నాలజీతో రీసైక్లింగ్ పరిశ్రమను గుంటూరులో అందుబాటులోకి తెచ్చినట్లు ప్రవాసాంధ్రుడు, ల్యాబ్స్ వ్యవస్థాపకులు అంబటి జగదీష్ వెల్లడించారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లో రోబోటిక్స్ ఏఐ టెక్నాలజీకి సంబంధించిన ఎవరెస్ట్ ల్యాబ్స్‌ను ప్రారంభించారు. జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్ట మొదటగా గుంటూరులో ఈ తరహా ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనివలన స్థానికంగా ఉద్యోగావకాశాలు మెరుగవుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విదేశాల్లో ఉద్యోగావకాశాలు కష్టతరమవుతున్న సందర్భంలో స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నామన్నారు. కంప్యూటర్ సైన్స్‌తో పాటు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రోబోటిక్స్ ఆపరేషన్స్ గ్రూప్‌లో పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత ఏఐతో ప్రయోగాత్మకంగా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అభివృద్ధిపై పనిచేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జెన్నీఫర్, అంబటి సుబ్బారావు, ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కిట్స్ కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు, మలినేని విద్యాసంస్థల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

సాయికృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి: యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని అన్నా క్యాంటీన్లో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్ పర్యవేక్షణలో శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిరుపేదలకు పట్టెడన్నం పెట్టె అన్నా క్యాంటీన్లు మూసేసి పేదలకు పెత్తందార్లు యుద్ధమంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసే విషప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. లోకేష్ పాదయాత్ర మున్ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయానికి తెరతీయటం ఖాయమన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

విశాలాంధ్ర-దుగ్గిరాల: వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనకై వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు అన్నారు. శనివారం దుగ్గిరాల గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉపాధి కూలీలను సంఘ సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి బడ్జెట్ పెంచాలని, పనులు జరిగే ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, పనిముట్లు ఇవ్వాలని, గ్రామీణ పేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యార్లగడ్డ శివయ్య, విశ్వేశ్వర రావు, తాడి బోయిన వెంకటేశ్వర్లు, గండు వెంకట సాంబశివరావు తులిమెల్లి నాగరాజు, ప్రసాదు, సుబ్బలక్ష్మి, నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అవసరమని డీపీఎం రాజకుమారి అన్నారు. మండలంలోని వేములూరిపాడులో గ్రామానికి చెందిన భీమనాధుని శేషమ్మ పొలంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు, గుంటూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శనివారం అవగాహన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ప్రత్తి పంటలో ప్రథమంగా వేసవి కాలంలో పచ్చరొట్ట పైర్ల క్రింద నవ ధాన్యాలు వేసుకొని 45 రోజులకు దున్నిన అనంతరం ప్రధాన పొలం చుట్టూ సరిహద్దు పంటగా రెండు వరసలు జొన్న, రెండు వరసలు సజ్జలు, బెండ వేసుకోవాలన్నారు. ప్రధాన పంటలుగా 6వరసలు ప్రత్తి, ఒక సాలు కంది పంట వేసుకోవడం వలన భూమి నత్రజని స్థిరీకరిస్తుందన్నారు. సరిహద్దు పంటలు వలన మిత్ర పురుగులు వృద్ధి చెందుతాయన్నారు. ప్రత్తి పంటను ఆశించే గులాబీరంగు పురుగు ఉధృతిని అరికడుతుందని లింగికర్షక బుట్టలు, పసుపు అట్టలు పెట్టుకొనే విధంగా రూతులకు అవగాహన కల్పించాలన్నారు. అడిషనల్ డిపియం జానకమ్మ, ఎన్.ఎఫ్.ఎ.లు ఉమాదేవి, ఝాన్సీ, వీర లక్ష్మి, మోడల్ మేకర్స్ అన్నామణి, ఇర్ల వెంకటేశ్వర్లు, వరప్రసాదు, ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

లాంప్ సంస్థ మొక్కలు పంపిణి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రముఖ లాంప్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అమీనాబాదు గ్రామంలో ఉర్దూ ఉన్నత పాఠశాలలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. దివంగతనేత డా.వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర జీవ వైవిధ్య మండలి వారి సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు సంస్థ అధినేత కొంపల్లి సాల్మన్‌పాల్ చెప్పారు. అందరు మొక్కలు నాటి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించి కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. వైకాపా నాయకులు రఫి, మండల కో-ఆప్షన్ సభ్యులు, ఆనంద్, సుభానీ, మీరావలి, కరిముల్లా, చంద్‌భాషా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-మంగళగిరి: తెనాలి ఫ్లైఓవర్ బైపాస్ రోడ్‌లో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన షేక్ రెహాన్ మహమ్మద్(19) స్పోర్ట్స్ బైక్ పై గుంటూరు వైపు నుండి విజయవాడ వెళుతున్నాడు. తెనాలి ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే లారీని ఓవర్టేక్ చేయబోయి లారీని ఢీ కొట్టాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే యువకుడు మృతి చెందాడు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మహేంద్ర సందర్శించారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD ABDUL AHAD** (Old Name) S/o Abdul Kalam, R/o D.No. 54-16-3025, Rahul Gandhi Nagar, 5th Line, Near Masjid - E- Mohammadiya, R.T.C. Colony Extension, Guntur, Guntur District - 522001, Andhra Pradesh have changed my name to **ABDUL AHAD.** Hereafer my name is known as **ABDUL AHAD.**

అంబటి ఆశయ సాధనకు కృషి

సంస్మరణ సభలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా చేసుకుని అలుపెరుగని పోరాటాలు చేసి ఆదర్శంగా నిలిచిన అంబటి ఆంజనేయులు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో స్థానిక ఎస్‌హెచ్ఓ కార్యాలయంలో అంబటి సంస్మరణ సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఏపీయూ డబ్ల్యూజే,ఐజేయూ నాయకుడిగా అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిన అంబటి జర్నలిస్టు హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపో తారని అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా గుంటూరు జిల్లాతో అంబటికి ఉన్న బంధాన్ని ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్ఎస్ మీరా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.భక్తవత్సలరావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, ఐజేయూ సభ్యులు గిరిధర్ కుమార్, ఓ.మార్కండేయులు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సునీల్ సందీప్, సీనియర్ జర్నలిస్టులు ఎస్.రవికుమార్, బొల్లిముంత కృష్ణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాంబాబు, కోశాధికారి ఫణీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు షేక్ రాజా సాహెబ్, కమిటీ సభ్యులు షేక్ షరీఫ్, శ్రీనివాసరావు, కోడిరెక్క కోటిరత్నం, కె.జయరాజు, పరశ్యామ్, షేక్ ఆసిఫ్, శర్మ, కార్తీక్, వెంకయ్య, సుజిబాబు, డాక్టర్ సేవా కుమార్, పవన్ నాయుడు, నాగూర్, భాస్కర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలి

విశాలాంధ్ర-తెనాలి : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు తెనాలిలో శనివారం నిరసన తెలిపారు. తెనాలి రైతు బజార్ వద్ద కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ అధికారంలోకి రాకముందు తమ ప్రభుత్వం ధరలు తగ్గిస్తాయని ఆకలితో బాధపడే పరిస్థితి ప్రజలకు లేకుండా చేస్తామని ఎన్నో వాగ్దానాలు చేశారని నేడు వాటిని విస్మరించారని చెప్పారు. నేడు అధికారంలోకి వచ్చాక అన్ని సరుకులపై ధరలు పెంచారన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నెత్తిన ధరల భారాన్ని మోపారని విమర్శించారు. నిత్యజీవిత అవసర ధరలు కొండెక్కి కూర్చున్నాయన్నారు. టమోట, పచ్చి మిర్చి, కూరగాయల ధరలు విపరీతంగా పెంచారని పేద ప్రజలు కొనే స్థితిలో లేరన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచారని వెంటనే ప్రభుత్వాలు ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రజలు ఏకమై వారిని ప్రశ్నిస్తారని అందుకు ఎర్రజెండా నిత్యం పోరాడుతుందని చెప్పారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు మాట్లాడుతూ పేదవాడు నేడు బతకలేని పరిస్థితిలో ఉన్నాడని ప్రజలందరూ కలిసి ఈ ప్రభుత్వాలను దించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, కొల్లిపర కార్యదర్శి బాలస్వామి, నాగరాజు, రాజేష్, రవితేజ, శేఖర్, ప్రదీప్, పవన్, యశ్వంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ప్రదాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరోగ్యశ్రీ ప్రదాత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా గుంటూరు మస్తాన్ దర్గా వద్ద వక్ఫ్‌బోర్డు కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్టార్ మస్తాన్ మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేల మనసులో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత అని కొనియాడారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కొరకు అనే సంక్షేమ పథకం అమలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, 23వ డివిజన్ వైసిపి అధ్యక్షుడు అబ్దుల్లా, 18 డివిజన్ వైసిపి అధ్యక్షులు ముక్తం భాష, మైనార్టీ నాయకులు ఖాజ మొహిద్దిన్, షేక్ నూర్ భాష, కోనేటి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో రాజన్న పదిలం: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'తన సంక్షేమ సంతకంతో చెరిగిపోని జ్ఞాపకం మిగిల్చిన మరణం లేని మహానాయకుడు, జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. ప్రతి పేదవాడికీ ప్రయోజనం చేకూర్చుతున్న సంక్షేమ పథకాల సాక్షిగా..'రాజన్న అమరం-ప్రజల గుండెల్లో పదిలం' అని ఆయన స్పష్టం చేశారు. రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో సరికొత్త సంక్షేమ అధ్యాయాన్ని లిఖించిన ఘనత వైయస్ రాజశేఖరరెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, అంబేద్కర్, అచ్చాల వెంకటరెడ్డి, బూసి రాజలత, డాక్టర్ బండ్లమూడి రోజా, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు అత్తోట జోసఫ్, కాకి శ్రీను, సోమి కమల్, సింగు నరసింహారావు, మాదాసు కిరణ్, గంగాధరరెడ్డి, స్టాలిన్, మంత్రి మహానంది, ఓర్చు శ్రీనివాసరావు, ఐతి సతీష్, తాడేపల్లి విజయకృష్ణశర్మ, భాగ్యారావు, రెడ్డి కోటేశ్వరరావు, కాటూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డరోడ్డులో సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-తాడికొండ : పెంచిన విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించా లని కోరుతూ సీపీఐ శనివారం స్థానిక అడ్డరోడ్డు సెంట ర్లో ఆందోళన చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్య పట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర రావు, నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు రేపూడి శ్రీనివాసరావు, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి షేక్ సిలార్ బి, మండల కార్యదర్శి కోటా రత్నకుమారి, షేక్ వలి, కృష్ణ పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 150వ రోజుకు చేరిన సందర్భంగా శనివారం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నుండి గణేష్ కళా మందిర్ వద్ద ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహం వరకు కార్మికులు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎన్.టి.యూ.సి. నియోజకవర్గ అధ్యక్షులు కె.టి.వి.ప్రసాద్ మాట్లాడుతూ లోకేష్ అన్ని వర్గాల ప్రజల సమస్యల తెలుసుకుంటూ యువగళం పాదయాత్రలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ టిఎన్టియుసి కార్యదర్శి కుక్కల ముడి మోహన్, రాష్ట్రభవన నిర్మాణ కార్మిక సాధికారక కమిటీ సభ్యులు కొట్టే శ్రీను, పలపాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు షేక్ సైదా,కొర్రపాటినాగరాజు,కంచర్లశివప్రసాద్,సాయి,వేముల ఇస్సాకు, మాదా రాంబాబు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కొర్రపాటి నాగరాజు,అక్కల చెన్నయ్య,సిహెచ్ శ్రీనివాసరావు,, బద్దిపూడి చెన్నయ్య, కోడి రెక్క నాని, బెజ్జం బాబురావు, మట్టిపల్లి రామ్మూర్తి, మాలపాటి దాసు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులు ఆపి ఆగిన పనులను పూర్తి చేయండి

విశాలాంధ్ర, తెనాలి : నందివెలుగు, పెదరావూరు మధ్యలో ఉన్న రోడ్డును పూర్తిచేయాలని అదే రీతిలో ఆకాలువలో 2వేల క్యూసెక్కు నీరు పారే బకింగ్ హాం కాలువ 6వందల క్యూసెక్కులు కూడా ప్రవహించడం లేదని ప్రభుత్వం వెంటనే మరమత్తులు చేయాలని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం పుట్టా రాఘవయ్య మిల్లు వద్ద హరిదాసు గౌరీశంకర్ ప్రభృతులు వైకాపా నుండి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కి అందరినీ మోసం చేశాడని 13 రోజులు తెనాలి నియోజకవర్గంలో పర్యటిస్తే రాజశేఖర్ రెడ్డి అబ్బాయనుకొని ప్రజలు తండ్రిని మించిన కొడుకు అని అనుకున్నారని అందుకు ఓట్లు వేసి గెలిపించితే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెదరావూరు-మంగళగిరి 200 కోట్లతో 4లైన్ల రోడ్డు జగన్ తనకు ప్రత్యేకంగా పిలిచి ఇచ్చాడని చెప్పిన ఎమ్మెల్యే ఆ రోడ్ ఏమైందని ప్రశ్నించారు? ఇసుక అక్రమ రవాణా పరిశ్రమ లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. తెనాలిలో అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని, కాని అదేమీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాన్సర్ మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో తాడేపల్లి టీడిపి కార్యాలయం ఎదుట నిర్వహించిన ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపుకి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వెంకట్రావు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపులో సుమారు 160 మందికి క్యాన్సర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బ్రెస్ట్, సర్వైకల్, లంగ్, పెద్దపేగు తదితర క్యాన్సర్లన్నింటికీ నిర్ధారణ పరిక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారాదాసు,పట్టణ మాజీ కౌన్సిలర్ చిన్నపోతుల సుబ్బారావు,మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, మంగళగిరి నియోజకవర్గ టిఎన్‌టియూసి అధ్యక్షులు కేటీవి ప్రసాద్, సీనియర్ నాయకుల అద్దంకి మురళి, కొయ్యగూర మల్లేశ్వరరావు, కార్యదర్శి మండవ గోపాలరావు, తెలుగు యువత అధ్యక్షుడు జి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న రాజధాని మహిళ రైతులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో రాజధాని మహిళ రైతులు మొక్కు తీర్చుకున్నారు. అమరావతి నుంచి దుర్గ గుడికి పాదయాత్రగా బయలుదేరిన మహిళ రైతులు మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకోని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం ఇదే రాజధానిగా ఉంటుందని మాట ఇచ్చి మడమ తిప్పారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి కూడా తల్లి, చెల్లి, కుమార్తెలు ఉన్నారన్నారు. రాజధాని మహిళలు రాజధాని ఉద్యమంలో అనేక కష్టాలు భరించి జైలుకు కూడా వెళ్లారని రైతులు గుర్తుచేసుకున్నారు. రాజధానిని స్మశానమని, ఎడారి అని పలువురు పలు రకాలుగా అవహేళన చేశారని, మా ఉసురు తప్పకుండా తగులుతుందని వారు ఆవేదనగా వెళ్ళబుచ్చారు. స్థానిక మంగళగిరి ఎమ్మెల్యేపై ఘాటైన విమర్శలు చేసిన రాజధాని రైతులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి రాజధానినీ ముందుకు వెళ్లకుండా అడ్డుకున్న ఘనత ఆళ్ల రామకృష్ణారెడ్డికి దక్కుతుందని అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా అమరావతిని పక్కనపెట్టారన్నారు. గుంటూరు జిల్లాలోనే మంగళగిరి ఎమ్మెల్యే చరిత్రలో మిగిలిపోతారని వారు దుయ్యబట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలని వైసీపీ ప్రభుత్వం విముక్తి నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని స్వామివారిని కోరినట్లు రాజధాని రైతులు తెలిపారు.

ప్రభుత్వం రైతులకు పేదలకు మధ్య చిచ్చు

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధానిలో ఆర్-5 జోన్ ఇళ్ల స్థలాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, పేదలకు మధ్య చిచ్చు పెట్టిందని జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. శనివారం ఆర్-5 జోన్లో ఇళ్ల స్థలాల నిర్మాణాలను నిరసిస్తూ తుళ్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఐనవోలులోని అంబేద్కర్ శృతి మనం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూములు ఇస్తే...వైసీపీ ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేయకుండా నాశనం చేసిందని దుయ్యబట్టారు.

ధర్మవరం సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా

విశాలాంధ్ర-మంగళగిరి: ధర్మవరానికి చెందిన చేనేత వస్త్ర చిరు వ్యాపారులపై అత్యంత పాశవికంగా వ్యవహరించిన విజయవాడలోని వస్త్ర దుకాణం వ్యాపారి అవినాష్ గుప్తాపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ మురుగుడు ధర్మవరంలోని ఇరువురి చేనేత చిరు వ్యాపారులపై విజయవాడలోని వస్త్ర దుకాణం యజమాని పాశవిక చర్యలను తీవ్రంగా ఖండించారు. అవినాష్ గుప్తాపై సెక్షన్ 307 నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

అవినాష్ గుప్తాను అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారులపై అతి కిరాతకంగా దాడి చేసిన అవినాష్ గుప్తాను అరెస్ట్ చేయాలని చేనేతలపై దాడులు జరిగితే సహించబోయేది లేదని అవినాష్ గుప్తా పై డిజిపి ఆఫీసులో ఫిర్యాదు చేశారు. బేతపూడి శేఖర్, పర్వతం మధు, గంధ వెంకట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌ను ఆదరించాలి

విశాలాంధ్ర-గుంటూరు : దశాబ్దాల పాటు కుటుంబంతో పాటు ప్రభుత్వానికి అనేక రూపాల సహకరించిన సీనియర్ సిటిజన్స్‌ను సమాజం ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంపరాల నారాయణమూర్తి అన్నారు. స్థానిక జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023, 26 సంవత్సరాలకు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర, జిల్లా కార్యవర్గాల అభినందన సభ శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బైసాని కైలాస్ నాథ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జాతీయ ఉద్యమ నాయకులు చాగంరెడ్డి పరమేశ్వర రెడ్డి, కుకునూరి రామచంద్రమూర్తి, కొండ నిర్మల, ఎం.వెంకటేశ్వరరావు, ఏఎంజీ ఉమామహేశ్వరరావు, యూవీవీ రత్నసాగర్, కామేశ్వరరావు, కోశాధికారి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర-దుగ్గిరాల: వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను శనివారం దుగ్గిరాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దానబోయిన సంతోష రూపా వాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జడ్పిటిసి సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ,గ్రామ సర్పంచ్ బాణావత్ కృషిబాయ్ మండల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా పంచాయతీ కార్యాలయం నందు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో, రైలుపేట చేరుకొని బోసుబొమ్మ సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, మార్కెట్ యార్డ్ సమావేశ మందిరంలో యార్డ్ చైర్మన్ షేక్ బాజి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు దాసరి వీరయ్య, శృంగారపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

విశాలాంధ్ర-గుంటూరు : ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు... పులకరింతలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికైంది. 1997 నుంచి 2022 విద్యాసంవత్సరంకు చెందిన 25 బ్యాచ్‌ల విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో శనివారం హైదరాబాద్‌లోని కొండాపురంలో గల విజ్ఞాన్స్ వరల్డ్‌వన్ స్కూల్ ప్రాంగణంలో కలిసారు. రెండున్నర దశాబ్దాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా గడిపారు. అలనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకున్నారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన నాక్ ఏం గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్‌లో 75వ ర్యాంక్, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని అన్నారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ కూచి, ప్రముఖ సినీ డైరక్టర్ అనిల్ రావిపూడి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

భారమైన సామాన్యుల బతుకు

విశాలాంధ్ర-మంగళగిరి: దేశవ్యాప్తంగా పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, కూరగాయలు, విద్యుత్ చార్జీలు, విపరీతంగా పెరిగిపోవడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలకు బతుకు బారమైందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. నగరంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం పెరిగిన నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలను నియంత్రించాలని తహశీల్దార్ రాంప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ, తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, ఉడత శ్రీనివాసరావు, జవ్వాది సాంబశివరావు, గుంటక సాంబి రెడ్డి, గోహర్ జానీ, పంతగాని మరియదాసు, గంజి వెంకయ్య, మానికొండ డాంగే, రామారావు, వెంకటేశ్వరరావు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

మరుపురాని మహానేత వైఎస్సార్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మరుపురాని మహానేత దివంగత నేత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా కొని యాడారు. ఆయన 74వ జయంతి వేడుకను పురస్కరించుకొని శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని 113 తాళ్ళూరు గ్రామంలో వైఎస్సార్ నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని గావించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి వైఎస్సార్ రాష్ట్ర సంక్షేమాభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, బత్తుల బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, గుమ్మడి చంద్రం, మార్పుల శివరామిరెడ్డి, ఎంగ్రెడ్డి హేమలత, అంజిరెడ్డి, చిన్నప్పరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు మేడా బాబు, చుక్కా రూతు, ఎంపిటిసిలు, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఉపశమనం ఇవ్వని జీఎస్టీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద, మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ ఉపశమనం ఇవ్వలేదని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ ప్రవేశంతో ఆయా వస్తూ సేవల రేట్లకు హేతుబద్ధత చేకూరిందని, మండిపోతున్న ధరలన్నీ జీఎస్టీ ప్రవేశంతో దిగివచ్చి సామాన్యుడి స్థాయికి కదిలిస్తాయని పాలకులు చెప్పినవన్నీ ఆచరణలో విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వస్తు సేవల పన్ను వచ్చి ఆరేళ్లు అయినా..ఈ కాలంలో వందలాది సవరణలు చేసిన తినే తిండి ఖరీదుగానే ఉంటున్నందుకు సామాన్యుడు ఆవేదన చెందుతూనే ఉన్నాడని, విద్య, వైద్యం, ఆహారం, నివాసం ఇలా దేనికి మినహాయింపు లేకుండా... కనీస అవసరాలు అన్న ధ్యాసే లేకుండా అధిక రేట్లతో అత్యధిక శాతం జనం నుంచి ఆదాయం సమకూర్చుకోవాలన్న లక్ష్యంతో ఏర్పడిన వ్యవస్థను ఎప్పటికైనా సరిదిద్దితే అసలైన హేతుబద్ధత చేకూరుతుందన్నారు. పన్ను పరిధిలో లేని అనేక ఉత్పత్తులు సేవలతో అప్పటివరకు వినియోగదారులకు దక్కిన ప్రయోజనాలను జీఎస్టీ దెబ్బతీసిన నేపథ్యంలో ఎన్ని లక్షల కోట్లు వచ్చాయన్న లెక్కల కంటే ఈ విధానం పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంత ఉపశమనం ఇచ్చిందన్న విషయమై పాలకులు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ రైతు దినోత్సవం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: దివంగతనేత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సెయింట్‌పాల్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో వైఎస్సార్ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉమ్మడి గుంటూరుజిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టినా వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ముందుగా నాలుగో ఏడాది 2022 సం.రానికి గాను ఖరీఫ్‌లో నష్టపోయిన రైతన్నలకు డా.వైఎస్సార్ ఉచిత పంటల భీమా విడుదలైన నష్టపరిహారం 5మండలాలకు మంజూరైన రు.4కోట్ల 16లక్షల 25వేల రూపాయలు వివరాలను చైర్ పర్సన్ రైతుల సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చుక్కా యేసురత్నం, తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, బత్తుల బ్రహ్మానందరెడ్డి, శాలు వాహన చైర్మన్ పురుషోత్తం, జిల్లా మండల వ్యవసాయాధికారులు, రైతు బరోసా కేంద్రాల సిబ్బంది, జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : కాకుమాను మండలంలో విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు చేసిన సేవలు అభినందనీయమని కాకువాను మండల విద్యాశాఖ అధికారి కేఎఫ్ కెనడీ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో కాకుమాను మండలం నుంచి 31 మంది ఉపాధ్యాయులు బదిలీ, పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ తరపున నిర్వహించారు. బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు కాకుమాను మండలంలోని వివిధ పాఠశాలల్లో వారు పనిచేసిన కాలంలో విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ-1 కెనడి, ఎంఈఓ-2 కె.విజయభాస్కర్ మాట్లాడుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉన్నతమైనదని అన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు. బదిలీ, పదోన్నతి పొందిన పాఠశాలలో కూడా అంకితభావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గేరా మోహనరావు, డి.సాయికృష్ణ, ఈ.శ్రీనివాస్, కె.సద్గుణరావు, టీజే మేరీ, శీలం అంకారావు, సీతారామాంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అధిక ధరలు అరికట్టాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు తగ్గించాలని, విద్యుత్ ఛార్జీలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో శనివారం బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. పెదకూరపాడు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్లపల్లి పానయ్య, దొడ్డ రాజు, కే రాజబాబు, పద్మారావు, వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పట్టణంలో 13వ వార్డులో ఉన్న పశు వైద్యశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. రైతాంగానికి, పశుపోషకులకు ఉపయోగపడేలా సంచార పశు వైద్య సేవ వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. పాడి పరిశ్రమ రైతాంగానికి ఆర్థిక చేతులు ఇచ్చే విధంగా ఉంటుందన్నారు. రోగా నిర్ధారణ ప్రయోగశాల వ్యాధి బారిన పడిన పశువులకు తక్షణం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, మల్లికార్జున్ రెడ్డి, మండల నాయకులు ఈసా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కాంతారావు, సత్తెనపల్లి,రాజుపాలెం, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, వీరయ్య, నాలుగు మండలాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శోభారాణి సూచించారు. మండల పరిధిలోని గారపాడు గ్రామంలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలు, గాబులు, కుండలు, నేలతట్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో నీరు నిల్వ ఉంచకూడదన్నారు. నిల్వ ఉండ నీటిలో దోమలు గుడ్లు ఏర్పాటు చేసుకొంటాయని, దోమ కాటు వల్ల అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని ఆమె సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు సక్రమంగా పనిచేస్తున్నారా... లేదా అని ప్రజలకు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యనిపుణులు వెలుగొండ రెడ్డి, ఏఎన్ఎం కోటమ్మ, శిరీష కుమారి, ప్రభావతి, ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా వైఎస్సాఆర్ జయంతి

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని అన్ని గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని వైసిపి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్‌చేసి పంపిణి చేశారు. గాదెవారిపల్లెలో వైఎస్సాఆర్ విగ్రహానికి పూలదండలు వేశారు. అనాధాశ్రమంలోని వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి సర్పంచ్ ప్రమీలాతేజనాయక్, గాదెవారిపల్లె సర్పంచ్ బైరెడ్డి చిన శ్రీనివాసరెడ్డి, ఎంపిపి మేకల శారదశ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి షేక్ షఫి పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-విజయపురి సౌత్: విద్యార్థులు చట్టాలపై అవగాహనను పెంచుకోవాలని మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శారద అన్నారు. శనివారం విజయపురిసౌత్ లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థినిలకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. జడ్జి శారద మాట్లాడుతూ విద్యార్థినిలు ఫోక్సో, నిర్భయ చట్టాలపై తప్పనిసరిగా అవగాహనను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో డైనింగ్ హాల్‌ను సందర్శించి, భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్జి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ రాజ్యం, లాయర్లు చందన్ నాయక్, రమావత్ రామునాయక్, మస్తాన్ వలి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై తిరుపతిరావు బాధ్యతలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల ఎస్సైగా తుళ్ళూరి తిరుపతిరావు స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన గబ్బా రవికృష్ణ బొల్లాపల్లి స్టేషన్ కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో సిసిఎస్ పల్నాడు నుండి తిరుపతిరావు శావల్యాపురం స్టేషన్ కి వచ్చారు. బాధ్యతలు స్వీకరించేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్సై తిరుపతిరావుని సిబ్బంది సాదరంగా ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా:వై.యస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని వినుకొండ నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పల్నాడు రోడ్ నందు పాత డా:కాశిరెడ్డి హాస్పిటల్ ఎదురు పులిహోర పంపిణీ నిర్వహించారు. మొదటగా వై.ఎస్.ఆర్, వేమన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేవాసమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి, కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది కర్నాటి చెన్నకేశవ రెడ్డి(సి.కే),మాజీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా డా:వై.యస్.ఆర్ ప్రారంభించిన ఎన్నో సంక్షేమ పథకాలు అత్యంత ప్రజాదరణ పొందాయన్నారు. నూజెండ్ల యం.పి.పి మేడం జయరామిరెడ్డి, వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్తు చార్జీలు తగ్గించాలి: మారుతి

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు సర్దుబాటు- ట్రూ అప్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద జులై 5వ తేదీ నుండి 10 వ తేదీ వరకు పెంచిన ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సీపీఐ పల్నాడు జిల్లా సమితి తరపున దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వ్యవసాయ పంపు చెట్లకు మీటర్లు బిగిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు గృహ వినియోగదారులపై మోయలేని బారం మోపుతుందని మారుతీ అన్నారు. 2014 నుండి టన్ను లోడుకు 30 నెలల పాటు వసూలు చేస్తున్నారని ఇప్పటికే 7 సార్లు కరెంటు చార్జీలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు, ఫిక్స్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, సర్వీస్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్చార్జీలు, అడ్జస్ట్ మెంట్ చార్జీలు ఇలా వివిధ రకాల పేర్లతో పేదప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చినట్టు విపరీతంగా కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. సాధారణ మధ్యతరగతి ప్రజలు సైతం కరెంటు బిల్లు చూస్తే షాక్ కొట్టే విధంగా భయపడి పోతున్నారని వీటికి తోడు అదనంగా అదనపులోడు పేరుతో వేల రూపాయలు వసూలు చేయడానికి సిద్ధమవుతున్నారని విమర్శించారు. ఇటీవలనే ఒక ప్రైవేటు సంస్థ కరెంటు ఉత్పత్తి చేయకపోయినా నిబంధనలకు విరుద్ధంగా హిందుజా సంస్థకు 1200 కోట్ల రూపాయలు చెల్లించారని ఈ మొత్తం కూడా రేపో మాపో ప్రజల వద్దనే వసూలు చేయడానికి సిద్ధమవుతున్నారని ఆయన దుయ్యబట్టారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గాలంటే రాజకీయాలకతీతంగా అందరం విద్యుత్ ఉద్యమంలో భాగస్వాములై పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దీక్షా శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్ ప్రారంభించారు. జై భీమ్ భారత్ పార్టీ జిల్లా నాయకులు గోదా జాన్ పాల్, మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జయ రావు పట్టణ కార్యదర్శి ఎం. సాంబశివరావు, మాల మహానాడు వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడి పూడి ఏసు రత్నం, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గారపాటి మోహన్రావు, జంగా సుగుణ, మీడియా ఇంచార్జ్ గోదా బాల, మక్కెన సుబ్బారావు బీదాబాబు కే. శ్యాంబాబు, దావులూరి ప్రదీప్, దాసు తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్

విశాలాంధ్ర-వినుకొండ: రెండు రాష్ట్రాల తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వైయస్సార్ 74వ జయంతి సందర్భంగా పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా. వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి. ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం పట్టణంలో ప్రధాన సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి సందర్భంగా పట్టణంలో నియోజకవర్గంలో ఆర్బికే కేంద్రాలు హెల్త్ సెంటర్లు సచివాలయాలు అగ్రి ల్యాబ్ ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వైయస్సార్ పాలనలో పలు సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. అదే బాటలో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి. సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారు ఇక పట్టణంలో తాను పలు అభివృద్ధి పనులు చేశానని మరికొన్ని జరుగుతున్నాయని అన్నారు తాగు నీటి సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు. పట్టణాన్ని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనను రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి గెలిపించి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాను వినుకొండ ఎమ్మెల్యేగా పనిచేయటం ఎంతో అదృష్టంగా భావించానని. ఆ సమయంలో పంచాయతీగా ఉన్న వినుకొండను మున్సి పాలిటీగా అప్గ్రేడ్ చేయటంతో పాటు పలు మున్సిపల్ కాంప్లెక్స్‌లు నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఏ శివారెడ్డి, గంట కాలేషా, యార్డు వైస్ చైర్మన్ కె రామారావు, రెడ్డి నాగ పద్మ, జడ్పిటిసి స్వెనొం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదిలో 15 లక్షల చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ విజయపురి సౌత్‌లోని కృష్ణా నదిలో ఆంధ్ర ప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 15 లక్షల చేప పిల్లలను శనివారం జలాశయంలో విడుదల చేశారు. 2023వ సంవత్సరంలో ఇది మూడో విడత ఇందులో 50 శాతం శీలావతి 30 శాతం బోసు 20 శాతం రాగండి విడుదల చేసినట్టు మత్స్య శాఖ వారు తెలియజేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల చేయడం మత్స్యకారులకు జీవన ఆధారానికి ఎంతో దోహదపడుతుందని వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ సాయి మార్కొండ రెడ్డి, జడ్పీటీసీ మల్లు స్వామి, జిల్లా వ్యవసాయ మండలి సలహా సభ్యులు శెరెడ్డి గోపిరెడ్డి, మత్స్యకారుల ప్రెసిడెంట్ కారే ముసలయ్య, బి.శ్రీను, తంగిరాల రామిరెడ్డి, షేక్ మస్తాన్, మైలపల్లి ఆనంద్, గంగరాజు, మైలపల్లి నూకరాజు, మల్లీ శీను, మైలపల్లి మల్లికార్జున పూరి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర-మాచర్ల: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్ లోని వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, శ్రీనివాస శర్మ, బోయ రఘురామిరెడ్డి, సాయి మార్కొండ రెడ్డి, ఉప్పలపాటి జానీ, తాడి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రబోతల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, మేకపోతు రామాంజి రెడ్డి, రాచూరి వలి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సాఆర్

విశాలాంధ్ర-నరసరావుపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా తమ పాలనలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ ప్రదాతగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ చేసిన సేవలను, సంక్షేమ పథకాలను అభినందించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డులో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యడ్లపాడు: వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలోని సొలస రోడ్డులో గల వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి శనివారం పూలదండలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యఘ్నే శ్వరరెడ్డి ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షైక్ జాన్ సైదా, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా, బి వి రెడ్డి, రామకృష్ణారెడ్డి, కల్లూరి బుల్లయ్య, మద్దుల హరి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గొంటు శ్రీనివాసరెడ్డి, వై ఎస్ కరిముల్లా, చిట్టిబాబు, తదితరులు నివాళులర్పించారు.

విశాలాంధ్ర-రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలో వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని వైయస్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ వైస్ చైర్మన్ శొంఠి రెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, సర్పంచ్ పూజల పుష్పవతి,మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి, యెనిగండ్ల రామారావు, పమ్మి సీతా రామిరెడ్డి,వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మండలంలోని రెంటాల, మంచికల్లు పాలవాయి గేటు, పాలువాయి, మిట్టగుడిపాడు, జెట్టిపాలెం, రెంటచింతల లోనే వివిధ కాలనీ లోనే ఉన్న వైఎస్ విగ్రహాలకు ఆ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, పులిహోర పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విశాలాంధ్ర-తాడేపల్లి: ఇప్పటంలో జెసిఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం ఇప్పటంలోని కమ్యూనిటీ హాల్ ఎదుట ఉన్న వైయస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కత్తిక మల్లికార్జున రావు,(బుల్లబాయి) గ్రామ పార్టీ కన్వీనర్ లచ్చి. వెంకటేశ్వర రావు గౌడ్, తులసీదాస్, హరిప్రసాద్ గౌడ్, గాజుల లక్ష్మీనారాయణ, మోదుగుల బ్రహ్మ రెడ్డి, పిన్నేపల్లి నాగేశ్వర రావు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన కూరగాయలు, పెట్రో ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెరిగిన పెట్రోల్, డీజిల్, కూరగాయల ధరలు తగ్గించాలని మండల కేంద్రంలో పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం పెరగటం మోదీ చేతకానితనానికి నిదర్శనమని, ఒక పక్క పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో సామాన్యుడు సతమతమవుతుంటే టమోటో ధరలు పెరగటం సామాన్యుడికి మింగుడు పడటంలేదని అన్నారు. తక్షణమే పెరిగిన ధరలను తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ నాయకులు ముప్పేర ఉదయ శంకర్, అబ్దుల్ రహీం, బొల్లారం సుభాని, అష్రాఫ్ పాల్గొన్నారు.

గృహ హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు : సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్ర స్కూల్‌లో అసంఘటిత కార్మికులకు చట్టపరమైన, గృహ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాది మాజేటి లక్ష్మి శనివారం అవగాహన కల్పించారు. పనిప్రదేశాలలో ఉండే లైంగిక ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలి, వారి హక్కులను చట్టపరంగా ఎలా పరిరక్షించుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మనోవికాస కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను దేవరకొండ నాగేశ్వర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ గణిక ఝాన్సీ ముఖ్య అతిధులుగా హాజరయ్యి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ సెల్ దేవరకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఝాన్సీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అంటే మొదటిగా గుర్తొచ్చేది దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అబ్దుల్ మాలిక్, ఆసిఫ్, భాష, అత్తోట జోసఫ్ కుమార్, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో.. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డీ 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డీ చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. జ్యోతిబాబు అధ్యక్షత వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి గుండెల్లో నిలిచి పోయారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నేత నూరి ఫాతిమ, డాక్టర్ డిఎస్ఎస్ ప్రసాద్, డాక్టర్ శివరామ కృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, వైసీపీ లీగల్ సెల్ నాయకులు వేముల ప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జిల్లా వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి పూలమాల వేసి నివాళులర్పించారు. వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, చుక్క చంద్ర పాల్, సందీప్, గద్దం పాల్ విజయ్ కుమార్, అంబటి రత్తయ్య, చిన పోల్ రెడ్డి, అహ్మద్ బాషా, జవహర్ బాబు, సయ్యద్ జాని గోల్డ్, సుంకర నాని, సుధీర్ బాబు, బాబు రావు, మల్లెల మోషే, మీర్ మహబూబ్ అలీ, మెహముద్, కరీమ్, మల్లవరపు చిన్న, బోడపాటి శ్రీను, వాల్మీకి శ్రీనివాస్, నిర్మల్ బాబు, ఎండీ ఉస్మాన్ పాషా, కావురి నాగేశ్వరరావు, మైలా కిరణ్, రెహమాన్, భాగ్యరాజ్, బాజి, తిరుమలరావు, మెఘునాద్, వసంత కుమార్, గోళ్ళ విజయ్ పాల్గొన్నారు.

తాడికొండలో: పొన్నెకల్లులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు పప్పుల సీతారామరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ శివాలయం సెంటర్లో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పల్లా విజయలక్ష్మి, పార్టీ నాయకులు దయాకర్, విజయ్, ఎన్.మధు, కాసిం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంగళగిరిలో: నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రానికి వైఎస్ చేసిన సేవలను కొనియాడారు. అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. గోలీ సాంబశివరావు, ఆర్.హనుమంతరావు, కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సాకారమైన గాంధీజి కలలు

విశాలాంధ్ర-శావల్యాపురం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న పాలనలో సాధ్యమైనదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు శనివారం ప్రారంభించారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని కారుమంచి ప్రధాన సెంటర్లో వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, ఎంపీటీసీ మల్లాపరపు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వినుకొండలోని ప్రాంతీయ పశు వైద్యశాల ప్రాంగణంలో డాక్టర్ వైఎస్సార్ బస్సు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని శనివారం శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి పశువుల యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో మరింత ప్రయోజనాలను పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలోని సాంకేతిక సహకారంతోపాటు పశురంగంలో కూడా అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతులకు ప్రయోజనకారిగా నిలుస్తుందన్నారు. పశు వారోత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని పశువుల ద్వారా పాల ఉత్పత్తి రంగాన్ని మరింతగా సమృద్ధి చేసేందుకు అధికారుల సూచనలు పాటించాలని తద్వారా పాల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, ప్రాంతీయ పశు వైద్యాధికారి బి.సరోజ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, జడ్పీటీసీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-నాదెండ్ల : మండలంలోని సాతులూరు గుంటూరు వెంకటప్పయ్య ప్రాథమిక పాఠశాలలో శనివారం నరసరావుపేటకు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలలో వైద్యశాల డాక్టర్లు సింగరాజు సాయికృష్ణ, సింగరాజు విద్య 440 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గొట్టుపాటి ఏసుబాబు, పాఠశాల హెచ్ఎం వి.శ్రీనివాసరావులు డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ వైద్యశాల వారు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ వెంకటేశ్వర్లు, పాటిబండ్ల శేఖరు, గద్దె కోటేశ్వరరావు, రావుల శ్రీనివాసరావు, కమ్మ సీతయ్య, షేక్ బాజీ, సుభాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేతివ్రాతపై ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర-వినుకొండ: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యా వికాస్ హై స్కూల్ నందు ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరకు చేతివ్రాత పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు ట్రస్ట్ చైర్మన్ బివి నాగేశ్వరరావు తెలిపారు. ప్రముఖ చేతివ్రాత నిపుణులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యాభ్యాసంలో చేతివ్రాత కీలకమని, అందమైన చేతి వ్రాతను బాల్య దశ నుండే విద్యార్థులు నేర్చుకుంటే వారికి జీవితాంతం ప్రయోజనాకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మీయ అతిథులైన మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షకీల పుట్టినరోజు వేడుకలను ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. చేతివ్రాతలో నైపుణ్యం సాధించుట ద్వారా విద్యార్థులు చదువులో ఏకాగ్రత చూపగలరని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ బివి నాగేశ్వరరావు దంపతులు కౌన్సిలర్ షకీలాను దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎంఎస్ కే బాష, కౌన్సిలర్ రెడ్డి నాగ పద్మ, అర్చన మూర్తి, 80 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ట్రస్ట్ కోఆర్డినేటర్స్ సిహెచ్ రమేష్, ఎస్ కె సుభాని పబ్లింగ్ నాయక్, హెచ్ఎం శ్రీమతి గంగవరపు వెంకాయమ్మ, కవి కరిముల్లా, విద్యా వికాస్ డైరెక్టర్ తిరుమల శెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్య వస్తే స్పందన ఉండదు...

విశాలాంధ్ర-గుంటూరు : వలంటీర్లు... సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వం పేద ప్రజలకు సమస్య వచ్చినా స్పందించే పరిస్థితులు లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పేదలకు ఆరోగ్యపరమైన ఆపద వచ్చినా వైసీపీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్న తెనాలి నియోజకవర్గ చక్రాయపాలెంకు చెందిన చందు సాయికుమార్‌ను మనోహర్ శనివారం పరామర్శించారు. వైద్యులు డాక్టర్ చింతా రామకృష్ణతో మాట్లాడి సమస్య తీవ్రత, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం పార్టీ తరుపున రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, సయ్యద్ జిలానీ, బందారు రవికాంత్, ఆళ్ల హరి, దివ్వెల హరిబాబు, ఎర్రు వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని పశువుల వైద్యశాలలో నియోజకవర్గ స్థాయి పశువాహన నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వారితో పాటు సంబంధిత అధికారులు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

విశాలాంధ్ర-రొంపిచర్ల : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ మరలా అధికారంలోకి రావడం ఖాయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో తురుమెళ్ళ గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం, జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన అన్ని వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రజలు జగన్ వైపు ఉన్నారని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ చిత్తుగా ఓడిపోయి భవిష్యత్ లేకుండా పోతుందని అన్నారు. టీడీపీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో అర్హులైన లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లు గ్రామ సచివాలయాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌గా కాటం బ్రహ్మయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్న గాజుల మాణిక్యం గడువు ముగియడంతో నూతన సర్పంచ్‌గా కాటం బ్రహ్మయ్య ప్రమాణ స్వీకారం చేశారు. జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎండీఓ కె.మ్యాథ్యూబాబు, గ్రామ కార్యదర్శి రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, మండల నాయకులు కాటం శ్రీనివాసరావు, చిరుమామిళ్ళ లింగారావు, చపారపు సంజీవరెడ్డి, పదాల హనిమిరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ నిధులు

విశాలాంధ్ర-దుర్గి : పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల నిధుల డబ్బులు నేరుగా అర్హుల ఖాతాలోకి జమ చేస్తున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, వ్యవసాయాధికారి అమీర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలు, వైఎస్సార్ ఉచిత పంట నష్టం పరిహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గానికి పంట నష్టం కింద రూ.11.38 లక్షలు మంజూరు కాగా, వాటిలో ఒక దుర్గి మండలానికి రూ.9 కోట్లు రావడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో ఈ నాలుగు సంవత్సరాల్లో సంక్షేమ పథకాలు ద్వారా రూ.1300 కోట్లు నేరుగా పేదవారికి అందించే కార్యక్రమం చేశామన్నారు. రోడ్లు, నాడు-నేడు కింద స్కూలు, గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు కోసం రూ.2350 కోట్లు మాచర్ల నియోజకవర్గానికి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అనుమతులు తీసుకొచ్చి పనులకు రూ.1600 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. మొత్తం కలిపి నియోజకవర్గానికి రూ.4 వేల కోట్లు జగన్ ఇచ్చారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రూ.9 కోట్ల నష్టపరిహారం చెక్కును విడుదల చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా ఎమ్మెల్యే సభాస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ గోపాల్, జడ్పీటీసీ యల్లమంద, సాయి మార్కొండారెడ్డి, ఎంపీటీసీ కె.గోపాల్, కటకం రామారావు, చినవెంకటయ్య, వెంకటప్పయ్య, గొంది నాసరయ్య, ఎంపీడీవో సమతావాణి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయం

విశాలాంధ్ర-పర్చూరు: రైతులు శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయ పద్ధతులను కొనసాగిస్తున్నారని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో నూతనంగా రూ.1.20 కోట్లతో నాబార్డు నిధులతో నిర్మించిన వ్యవసాయ పరీక్షల ప్రయోగశాల, పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను వైఎస్సార్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రారంభించి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులకు అధికారుల సలహాలు, సూచనలు స్వీకరించాలని, ఎరువులు, పురుగు మందులు ఆర్బీకేల ద్వారా పొందాలని, కొనుగోలు సమయంలో తీసుకున్న రసీదు భద్రంగా ఉంచాలని సూచించారు. ఏడీఏ నాగభైరు మోహనరావు మాట్లాడుతూ వ్యవసాయ పథకాలు అర్హులకు అందుతాయని, ప్రతి రైతు విధిగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఏడీఏ మోహనరావు, పశు వైద్యాధికారి మాధవీలత, ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, ఏఓలు సమరనాథ్, రామ్మోహనరెడ్డి, వేణుగోపాల్, రైతు అధ్యక్షులు కోటా హరిప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, మల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రోటరీ చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: దివ్యాంగులకు రోటరీ చేయూత ఇస్తుందని రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివా సరావు తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో శనివారం ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ వారి సహకారంతో రోటరీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. రోటరీ ద్వారా సేవలు విస్తృత పరుస్తామని శ్రీనివాసరావు తెలిపారు. సహ కారం అందించిన మినిస్ట్రీస్ ప్రతినిధులు యేసురత్నం, మోహనకృష్ణకు రోటరీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి అంజనేయులు, మున్నంగి వెంకటసుబ్బయ్య, తోకల కృష్ణమోహన్, బి.రాజగోపాలరెడ్డి, ఈపూరి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర-పర్చూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు స్థానిక బొమ్మల సెంటర్ నందు శనివారం ఘనంగా జరిగాయి. వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ వైఎస్సార్, అంబేద్కర్, వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి జోహార్ వైఎస్సార్ నినాదాలు చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోటా హరిప్రసాద్, కటారి అప్పారావు, తులసి నాగమణి, కోటా శ్రీనివాసరావు, గోరంట్ల శివకుమారి, మల్లా శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి, ముప్పాళ్ళ రాఘవయ్య, తోకల కృష్ణమోహన్ ఉన్నారు.

ప్రజా శ్రేయస్సుకు పరితపించిన వైఎస్సార్

విశాలాంధ్ర-అద్దంకి : ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి వైఎస్, రాజశేఖరరెడ్డి అని శాప్‌నెట్ చైర్మన్ నియో జకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం పట్టణంలో పలు చోట్ల వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బంగ్లారోడ్డు, భవానీ సెంటర్,ఎన్టీఆర్ నగర్ నందు పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేసి వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్,గుంజి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన డా,వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రారంభించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు అవిశన జ్యోతి, వ్యవసాయాధికారులు కె,ధనరాజ్, కొర్రపాటి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ వై శంకర్ నాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నివేదిక 2022-23 సంవత్సరానికి సంబంధించి ప్రజావేదిక జరిగింది. పీడీ మాట్లాడుతూ ఉపాధి పనులలో కొలతలు సక్రమంగా ఉండాలని, వేతనాలు సక్రమంగా అందాలంటే కొలతల నిర్ధారణ ఉండాలని సూచించారు. సమయ పాలన కూలీలు పాటించాలని. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో డీవీఓ శోభన్ బాబు, ఎంపీడీవో వి ప్రద్యుమ్న కుమార్, ఏపీడీ రాజేష్, అంబుడ్స్ మెన్ రత్తయ్య, ఏపీవో బుల్లియ, ఎస్ఆర్పి విజయభాస్కర్, ఈసీలు ఇతరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు మారుపేరు వైఎస్ఆర్

విశాలాంధ్ర - చీరాల: సంక్షేమంలో నూతన ఒరవడి సృష్టించి, రాష్ట్ర చరిత్రలో ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు పూయించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. చీరాల గడియార స్తంభం సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన మరణించిన ప్రతి పేదవారి మనసుల్లో బ్రతికే ఉన్నారని ఆయన చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు పాల్గొన్నారు.

పథకాలు... పదనిసలు

- దారి తప్పుతున్న ప్రభుత్వ ఆశయం
- అనర్హులకు ఆర్థిక వనరులుగా పథకాలు
- అడ్డదారుల్లో ప్రజలు- పట్టించుకోని అధికారులు

నేత కార్మికులే.....కానీ చేనేత వీరి వృత్తి కాదు. చర్మకారులే... కానీ చెప్పులు కుట్టరు. డప్పు కళాకారులట... కానీ వాయిద్యం తెలియదు. గీత కార్మికులే.... కల్లు గీయరు. మత్స్యకారులే...చేపల వేట వీరి జీవనం కాదు. ఫోటోలో టైలర్ ...కానీ టైలర్లు కాదు. ప్రభుత్వం ఇస్తుంది.. తీసుకుంటున్నాం తప్పేంటీ...? ఇది నేటి సమాజంలో ప్రజల పోకడ. ప్రజల్లో మార్పు రానంత వరకు ప్రభుత్వాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పవు. ఉచిత పథకాలు అర్హులైన నిరుపేదలకు అందినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది.

విశాలాంధ్ర-రేపల్లె : పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి కొరివిలా మారాయి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం ఆశయం పక్క దారి పట్టింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తి పథకాలు అనర్హులకు ఆర్థిక వనరుగా మారాయి. వాలంటరీలు, స్థానిక నాయకుల సూచనల మేరకు అధికారులు, అర్హత లేనివారికి పథకాలు అందిస్తూ ఖజానాకు గండి కొడుతున్నారు. ఒక్కో పథకంలో అర్హులైన పేదల కంటే, అనర్హులైన పెత్తందార్లు అధిక సంఖ్యలో ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అర్హత నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అధికారులు, స్థానిక నాయకుల వత్తిళ్లతో ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. నేతన్న నేస్తం పథకంలో అనర్హులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2019 డిసెంబరులో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. చేనేత వృత్తిగా, మగ్గంపై ఆధారపడి జీవించే వారికి సంవత్సరానికి రూ.24 వేలు అందిస్తుంది. మగ్గం ప్రామాణికంగా, గుంట మగ్గం ఉన్న ప్రతి ఇంటికి నేతన్ననేస్తం వర్తిస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. దీనిని ఆసరాగా చేసుకుని అక్ర మార్కులు అడ్డదారులు వెతికారు. పథకం ప్రారంభమైనప్పుడు ఉన్న లబ్ధిదారులకంటే ప్రస్తుతం ఆ సంఖ్య రెండురెట్లు పెరిగింది. కంపెనీ లలో పని చేసేవారు, సైకిల్ షాపులు, బేల్దార్ మేస్త్రీలు, కూలీలు హోటల్ లో పనిచేసేవారు, కూరగాయలు అమ్మేవారు, కరెంటు పని చేసేవారు, కౌన్సిలర్లు, ప్రింటింగ్ ప్రెస్ నడిపే వారు, వస్త్ర దుకాణాల యజమానులు, విలేకరులు ఇలా అనేక రకాల వృత్తులు చేస్తున్న వారిని నేతన్న నేస్తం పథకం లబ్ధిదారులుగా చేర్పించారు. సీఎం బటన్ నొక్కినప్పుడల్లా వీరివద్ద నుండి రూ.5 వేలు ఆ పైన తీసుకునే నాయకులు ఉన్నారు. గ్రాఫిక్ మగ్గన్ని తయారు చేసి ఇంటింటికి తీసుకువెళ్లి మగ్గంపైన పనిచేస్తున్నట్లు ఫోటోలు తీసి లబ్ధి పొందుతున్నారు. పట్టణంలోని ఇసుకపల్లి చేనేత సొసైటీ ఆధ్వర్యంలో 2019లో మొదటి విడత నేతన్న నేస్తం లబ్ధిదారులు 18 మంది ఉన్నారు. 2020లో ఈ సంఖ్య 96కు చేరింది. ప్రస్తుతం 100 మంది వరకు ఉన్నారు. మండలంలోని పేటేరు గ్రామంలో కూడా ఇదే పరిస్థితి. ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు వీరికి ఏ మాత్రం పట్టవు. నేతన్న నేస్తం పథకం పొందేందుకు స్వంత మగ్గం కలిగి ఉండాలి, కుటుంబంలో ఎన్ని మగ్గాలు ఉన్న ఒక్కరికే అవకాశం, దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు మరియు మాస్టర్ వీవర్ షెడ్లలో పనిచేసే వారికి ఈ పథకం వర్తించదు. చేనేత ఉప వృత్తులలో పనిచేసే వారు అనర్హులు గా ప్రభుత్వం నిబంధనలు పెట్టింది. చేనేత వృత్తిగా మగ్గంపై ఆధారపడి జీవించే వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకపల్లిలో ఇష్టానుసారంగా, పేటేరులో ఫిఫ్టీ ఫిఫ్టీ బెనిఫిటీతో అడ్డగోలుగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇసుకపల్లి లో గుంట మగ్గంపై ఆధారపడి జీవించే వారు కేవలం ఇద్దరే ఉన్నారు. చేనేత సహకార సంఘంలో పనిచేసే కార్మికులు 30 మంది ఉంటారు అనుబంధ రంగాల కార్మికులు 10 మంది ఉంటారు. మొత్తం మీద ప్రభుత్వ నిబంధనల ప్రకారం మగ్గంపైన ఆధారపడి జీవించేవారు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగిలిన వారు అనర్హులు. వార్డు కౌన్సిలర్ ఇంట్లో ఇద్దరు, వస్త్ర వ్యాపారం చేసే వారు, టైలర్లకు, ఓ చానల్ విలేకరి, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఆస్తులు ఉన్నవారు ఇలా చాలామంది ప్రభుత్వ ఇస్తున్న నేతన్న నేస్తం లబ్ధిదారులుగా ఉన్నారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వాల్సిన రాజకీయ పార్టీలు, ఓట్ల రాజకీయం కోసం ఉచిత పథకాలు ఇస్తున్నాయి. ఎవ్వరు అధికారంలోకి వచ్చిన మా బ్రతుకుల్లో ఏ మార్పు ఉండదు. ఉచిత పథకాలు తీసుకుని కోట్లు కూడగట్టలేము, మేడలు మిద్దెలు కట్టలేము. రాజకీయ నాయకులు కోట్లు కొల్లగొడుతుండగా మేము పథకాలు తీసుకుంటే తప్పేంటని ప్రజలు సమర్థించు కుంటున్నారు. ఏళ్ల తరబడి పేదలుగా ఉన్నవారు నిరుపేదలవుతుంటే, నాయకులు మాత్రం తరతరాలకు తరగని ఆస్తులను కూడగడుతున్నారని ఆరోపిస్తున్నారు. కోట్లు ఖర్చు చేసి అధికారంలోకి వచ్చామని నాయకులు అంటుంటే, ఓటుకి రూ 500 ఇచ్చిన నాయకులు కోట్లు

రైతు సంక్షేమానికి వైసీపీ పెద్దపీట: మంత్రి

విశాలాంధ్ర-వేమూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసాను కల్పిస్తు రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పేర్కొన్నారు శనివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులోని వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ ప్రాంగణంలో నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు లక్ష్మీ అధ్యక్షత వహించారు. సభలో మంత్రి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని రైతు దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషదాయకమన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయ సాధన కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ దళారీ వ్యవస్థ నుండి రైతులను కాపాడేందుకు నూతన ప్రణాళికలను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు ఈ విషయంలో రైతులకు బహుళ ప్రయోజనకరమైన అనేక విధానాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని పేర్కొన్నారు నిపుణుల సూచనల కన్నా మిన్నగా ముఖ్యమంత్రి నూతన ఆలోచనలతో రైతులకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు బాపట్ల జిల్లాలో పంట బీమా కింద నాలుగు కోట్ల రూపాయలు కేటాయింపు కాగా నియోజకవర్గంలోని అమర్తలూరు మండలానికి రెండు కోట్ల రూపాయలు కేటాయించారన్నారు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా నియోజకవర్గంలోని రైతులకు బహుళ ప్రయోజనం కలుగుతుందని సంబంధిత సేవలను ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, సర్పంచి సజ్జ లక్ష్మి తిరుపతమ్మ, జడ్పిటిసి గాజుల హేమలత, వ్యవసాయ శాఖ అధికారిని సునీత, ఎంపీపీ మోహన్ రావు, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, పెరవలి వేమూరు సొసైటీల అధ్యక్షులు విష్ణు, మొలకల వెంకట రెడ్డయ్య, గాజుల భాను ప్రకాష్, మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు భట్టిప్రోలు ఎంపీపీ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి చీరాల రాక

విశాలాంధ్ర - బాపట్ల : హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా జడ్జి కె.మన్మథరావు బాపట్ల జిల్లాకు విచ్చేశారు. చీరాల ఓడరేవులోని అతిథి గృహంలో శనివారం ఆయన బస చేశారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన వారిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, న్యాయమూర్తులు ఎం సుధా, షేక్ రెహనా, షేక్ రిషాద్ నాజ్, నరహరి శ్రీనివాసులు, చీరాల ఆర్డీవో పి.సరోజిని, తహసిల్దార్లు ప్రభాకర్, అశోక్ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

జన నేతకు ఎంపీ నివాళి

విశాలాంధ్ర-రేపల్లె : జననేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎంపీ మోపిదేవి వెంకటరమణ కేక్ కట్ చేశారు. అనంతరం బస్ స్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా రాజశేఖర్ రెడ్డి పేరు గడించారని తెలిపారు. ఒక డాక్టర్‌గా ప్రజల అవసరాలను గుర్తించి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. విద్యకు పేదరికం అడ్డు కాకూడదని ఫీజు రీఎంబెర్స్మెంట్ ను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. ఆయన భౌతికంగా దూరమైన ఆంధ్రుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు. 108ను అందుబాటులో నికి తీసుకుని వచ్చి ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్యసేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

సంక్షేమం సృష్టికర్త వైఎస్సార్

విశాలాంధ్ర-బల్లికురవ : మండలంలో అన్ని గ్రామలలో దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నక్క బొక్కలపాడులో సర్పంచి దూళిపాల బుల్లి రామయ్య బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య ఆధ్వర్యంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ 2 రూపాయలకే కిలో బియ్యం, ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్ ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో దేశ చరిత్రలోనే మహోన్నత వ్యక్తిగా నిలిచాడన్నారు. జలయజ్ఞం పేరుతో గ్రామ గ్రామానికి తాగునీరు, సాగునీరు అందించిన ఘనపాటిగా వైయస్సార్ నిలిచారని, ఆయన పాలనలో రైతన్నలు రారాజుగా వెలుగొందారని అన్నారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, ఎస్ఎల్ గుడిపాడు సర్పంచి పసల అంజలి నాగేశ్వరరావు జెసిఎస్ మండల ఇన్చార్జి టి సరేష్, బండి గంగా ప్రసాదు పాల్గొన్నారు.

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జిల్లా కలెక్టరేట్ స్పందన హాలులో జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడుగా సిహెచ్ సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా బి.ఓంకార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆర్ వి.రాజేష్ తెలిపారు. ఈ కమిటీ ఎంపిక ప్రక్రియకి ముఖ్య అతిథిగా ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ వి రాజేష్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఆర్ వి యస్ కృష్ణ మోహన్‌లు హాజరయ్యారన్నారు.

రైతుకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

- కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - బాపట్ల : రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. వై.ఎస్.ఆర్. రైతు దినోత్సవం స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా జిల్లాలోని 7,461 మంది రైతులకు పంటల బీమా కింద రూ.5.04 కోట్ల నగదును అందజేశారు. ముందుగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, అధికారులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వై.ఎస్.ఆర్. 74వ జయంతి కార్యక్రమంలో భాగంగా రైతు దినోత్సవాన్ని వ్యవసాయశాఖ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేసేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తుందన్నారు. రైతులు సుభిక్షంగా ఉండడానికి ప్రభుత్వమే పంటల బీమా చేస్తుందన్నారు. వ్యవ సాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాను మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి వైపు రైతులు సాగాలన్నారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ రైతుల పక్షపాతి ప్రభుత్వంగా పాలన సాగిస్తుందని అన్నారు. వైఎస్ఆర్ జయంతి కార్యక్రమంలో భాగంగా రైతు దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వము చేయలేనంతగా రైతులకు మేలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన నిర్వహిస్తుందన్నారు. రైతుల కొరకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు, ఎఎంసి చైర్మన్ పి.ప్రసాద్, అనుబంధశాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మానవుడే మహనీయుడు

విశాలాంధ్ర - చీరాల : నేటి సమాజంలో విద్యార్థులలో అభ్యుదయ భావాల చైతన్యం పెంచేందుకు వివిధ కేంద్రాల్లో మానవుడే మహనీయుడు ప్రచారోద్యమం నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. చీరాల విటల్ నగర్లోని ఏఆర్ ఎంహైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక, ఘంటసాల చైతన్య వేదిక సంయుక్తంగా చేపట్టిన మానవుడే మహనీయుడు రాష్ట్రస్థాయి ప్రజారోద్యమం సమాజానికి అవసరమని అన్నారు. జన విజ్ఞానవేదిక నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పది అభ్యుదయ భావాల అంశాలతో 100 మంచి పాటలతో రూపొందించిన మానవుడే మహనీయుడు ప్రచారోద్యమం నేటి యువతకు సామాజిక అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నబాబు, రమేష్, రామిరెడ్డి, ఆవుల కళ్యాణి,నిర్మలమ్మ, నాగేశ్వరరావు, ప్రసన్న, సుధారాణి, భవాని, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : యువత క్రీడల్లో రాణించాలని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు అన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలోని నక్షత్రనగర్ లో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఆశీస్సులతో నిర్వహించిన మోపిదేవి రాజీవ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. నక్షత్రనగర్ వర్సెస్ కొత్తపాలెం జెట్టులు తలబడగా నక్షత్రనగర్ జెట్టు విజేతగా నిలిచారు. ముఖ్య అతిథిగా హరనాథ్ బాబు విజేతగా నిలిచిన జెట్టుకు మొదటి బహుమతి రూ.50 వేలు షీల్డ్, రెండో బహుమతి రూ.30 వేలు షీల్డ్, మూడవ బహుమతి రూ.20 వేలు షీల్డ్‌లను అందజేశారు. అయన మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో అవసరమని, భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపోటములను తేలిగ్గా తీసుకోని స్నేహభావంతో మెలగాలని సూచించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ కొక్కిలిగడ్డ రవి, ఎంపీటీసీలు గోపాలకృష్ణ, ఎల్ఎస్ఆర్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్‌సీపీ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వైయస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అయన మాట్లాడుతూ పేదల పెన్నిధి వైయస్సార్ అన్నారు. వైఎస్ఆర్ అంటే వైద్యుడు, సంక్షేమానికి ఆద్యుడు, రైతు బాంధవుడు అని అభివర్ణించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం సంచార వైద్యశాల 104 ప్రవేశపెట్టి ఉత్తమ వైద్యసేవలు అందించారన్నారు.నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేసి ఉన్నత విద్య అభ్యసించేందుకు అవకాశం కల్పించారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. తండ్రి బాటలోనే సీఎం వైఎస్ జగన్ పయ నిస్తున్నారని చెప్పారు. జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు మరింత మేలుచేసే కార్యక్రమాలను చేయబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

విశాలాంధ్ర - నిజాంపట్నం : పేదల గుండె చప్పుడు వైఎస్సార్ అని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం నిజాంపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి వైఎస్సార్ అని అయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ అని చెప్పారు. అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడు అని కొనియాడారు. ఆ మహానాయకుడు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పి.నాజర్ ఖాన్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, బోటు ఓనర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రుణాల అందజేత

విశాలాంధ్ర - చీరాల రూరల్: చీరాల మునిసిపల్ కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి చీరాల నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బ్యాంక్ లింకేజి రుణాలు మంజూరు అయిన 27 స్వయం సహాయక సంఘాల వారికి బ్యాంక్ రుణాలు అందించారు. మొత్తం 3 కోట్ల 37 లక్షల రూపాయల చెక్కును గ్రూప్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మెప్మా సీఎంఎం సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, సీఓలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్జేఈవైఎస్ ఇన్ఫినిటీ సొల్యూషన్స్ వార్షికోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల : ఇన్నోవేషన్, ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధికి స్టార్టప్ లు చోదక శక్తి అని, తెలంగాణ ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. నగరంలో జరిగిన ఆర్జేఈవైఎస్ ఇన్ఫినిటీ సొల్యూషన్స్' రెండో వార్షికోత్సవంలో జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. స్టార్టప్ లు కొత్త దృక్పథాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కారానికి చురుకైన విధానాలను తీసుకొస్తాయన్నారు. ప్రభుత్వాలు, పారిశ్రామిక దిగ్గజాలు, సమాజం స్టార్టప్ ల అపార సామర్థ్యాన్ని గుర్తించి మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యం. 'రన్ ఫర్ ది సక్సెస్' అనే ఆర్జేఈవైఎస్ కార్నివాల్ ట్యాగ్ లైన్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం గ్రామానికి చెందిన ఆర్జేఈవైఎస్ కంపెనీ సీఈవో రత్నరాజు జెట్టి, రెండేళ్లలో దాదాపు 50 మందికి పైగా ఉపాధి కల్పించారు. 'ఈ సందర్భంగా...రత్న రాజు మాట్లాడుతూ.. ఆర్జేఈవైఎస్ ఇన్ఫినిటీ సొల్యూషన్స్ రెండో వార్షికోత్సవాన్ని జరుపుకోవడం, మైలురాయి చేరుకోవడంలో మా బృందం కృషి, అంకితభావం, నైపుణ్యం, అలాగే మా క్లయింట్ల విశ్వాసం, మద్దతు ఉంది అని తెలిపారు. ఈ సందర్భంగా, ఉద్యోగులకు అవార్డులను కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 'గైన్ సైట్' సంస్థ ప్రతినిధులు శ్రీధర్ గొల్లపల్లి, సుధీర్ గోదా, పవన్ తాళ్లపల్లి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంల సహకారంతో శ్రీ భావనపురి సంస్థల వారి ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగాలకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కానిస్టేబుల్ ఎం టీ ఎస్, హవల్దార్, సి హెచ్ ఎస్ ఎల్, సి జీ ఎల్ ఉద్యోగాలకు 90 రోజులు ఉచిత శిక్షణ అందిస్తున్నామని ఆ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ శిక్షణకు దూదేకులు, ముస్లిం, క్రిస్టియన్, శిక్కు, బౌద్ధ, జైన, పారశీక వంటి మైనారిటీలు అర్హులు అని అన్నారు. ఈ నెల 12 వ తేదీన క్లాసులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి చేతుల మీదుగా ఉచిత శిక్షణకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కరణం బలరాంకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేవిఆర్ జిశర్మ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.